విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 28, ఆగష్టు 2024

టీడీపీ నాయకుడికి మాతృవియోగం

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని కునుకుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గూడాల మురళీధర్ రెడ్డి మాతృ మూర్తి గుడాల నాగ లక్ష్మమ్మ (75) మంగళవారం వేకువ జామున మృతి చెందారు. పాణ్యం మాజీ శాసన సభ్యుడు బిజ్జం పార్థసారధి రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఐవీ పక్కీర రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ, అవుకు మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ చల్లా విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఉగ్రసేనారెడ్డి, ఆకుల నాగిరెడ్డి తదితరులు నాగలక్ష్మమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సాయంత్రం 4 గంటల సమయంలో నాగలక్ష్మమ్మ అంత్యక్రియలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజ్జం, గూడాల అభిమానులు కునుకుంట్ల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు, పరిశ్రమల్లో భద్రత భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించి ఉద్యోగులు, కార్మికుల రక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత నిర్వాహకులను సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో జిల్లాలోని ఫ్యాక్టరీలు, పరిశ్రమల నిర్వాహకులు, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు, పరిశ్రమలలో అంతర్గత సేఫ్టీ ఆడిట్ త్వరితగతిన నిర్వహించి, గుర్తించిన లోపాలను సరిచేస్తూ భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని రకాల పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న 32 ఫ్యాక్టరీలు, 1500 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో పనిచేస్తున్న 28 వేల మంది ఉద్యోగుల భద్రతతో పాటు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని చోట్లా మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని, ప్రమాదాలపై కార్మికులకు, సమీప నివాసితులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి కంపెనీ పరిసరాల్లో అలారం సిస్టం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ వై.శ్రీనివాసరెడ్డి, అగ్నిమాపక అధికారి జి.బాలరాజు, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునిప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాస యాదవ్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బహిరున్నిసా బేగం తదితరులు పరిశ్రమలలో చట్టపరమైన అంశాలపై వివరించారు.

ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న పాలకులు ఆసుపత్రిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆసుపత్రికి వచ్చి ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో వెంటనే నిధులు మంజూరు చేయించాలన్నారు. ఆసుపత్రిలో అదనపు గదులు, ఐసీయూ లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ జనరల్ వార్డ్ సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన వెంటనే జనరేటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సమావేశం అనంతరం పలు విభాగాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనిఖీ నిర్వహించారు. రోగులకు మెరుగైన వైద్యం అందుతున్నదా లేదా అని పరిశీలించారు. కంటి వైద్య చికిత్స కేంద్రంలో స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. ఆసుపత్రి ఆవరణలోని వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, ఆరోగ్య విస్తరణ అధికారి దస్తగిరి రెడ్డి, డాక్టర్ వసంత, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటలకు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : రైతులు తమ పంటలకు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని ఆత్మకూరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి కె.చందన తెలిపారు. మండలంలోని భానుముక్కల గ్రామంలో మంగళవారం ఆత్మకూరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి మిరప పంటలో ఈ క్రాప్ బుకింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. దీనివలన ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలకు, కూరగాయలకు, పూల తోటలకు వివిధ రకాల సబ్సిడీలు ఉన్నాయని వాటిని రైతులు తప్పనిసరిగా సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాను ముక్కల ఎంపీఈఓ ముర్తుజావలి, ఇలియాస్, రైతులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు సిద్ధం..

విశాలాంధ్ర - డోన్ రూరల్: గణేష్ ఉత్సవాలకు సిద్ధం అవుతోందని కమిటీ అధ్యక్షులు కేవీ ఫణిరాజు, కార్యనిర్వహణ అధ్యక్షులు సందు రమణ తెలిపారు. 8 ఏళ్లుగా ఎదురు చూస్తున్న గణపతి భక్తుల యువకుల కల నెరవేరనుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. యువత ఉత్సాహంగా భక్తి భావంతో జరుపుకునే శ్రీ గణేష్ ఉత్సవాలు 3 రోజుల నుండి 5 రోజులకు గౌరవ ఎంఎల్ఏ మరియు గణేష్ కమిటీ గౌరవ అధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అంగీకరించడం జరిగిందన్నారు. డీఎస్పీ శ్రీనివాసులును కలిసి కమిటీ తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అందుకు డీఎస్పీ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించారని కమిటీ సభ్యులు అన్నారు. కమిటీ జనరల్ సెక్రటరీ హను మంత రెడ్డి, మెంబర్ రాము పాల్గొన్నారు.

ఆలయంలో వేలం పాట..

విశాలాంధ్ర - బనగానపల్లె: యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు నేడు ఉదయం 10 గంటలకు కొబ్బరికాయలు, పండ్లు, బొమ్మలు, ఐస్ క్రీములు అమ్ముకొనే హక్కు, తలనీలాలు, కొబ్బరి చిప్పలు పొగుచేసుకొను హక్కుల కొరకు సీల్డు టెండరు, బహిరంగ వేలములు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆసక్తి గలవారు తగిన డిపాజిట్టు చెల్లించి, పాల్గొనవచ్చునని తెలిపారు.

ఆయూష్ యోగ కేంద్రంలో అవగాహన..

విశాలాంధ్ర - నంద్యాల: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆయుష్ యోగ కేంద్రం నిర్వాహకులు ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై ఆయుష్ యోగ కేంద్రమందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ, దృష్టిలోప నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ దస్తగిరి పర్ల ముఖ్య అతిథులుగా హాజరై యోగ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుండి మాత్రమే అవయవాలు స్వీకరించడానికి అవకాశం ఉంటుందన్నారు. నేత్రదానం ద్వారా కార్నియాను మాత్రమే సేకరిస్తారన్నారు.

పురపాలక సమస్యల పరిష్కారానికి ఆమోదం..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పురపాలకలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి 15 అంశాలను ఆమోదించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ తెలిపారు. పురపాలక సంఘం మున్సిపాలిటీ కౌన్సిలర్ల సాధారణ సమావేశం మంగళవారం మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కమిషనర్ హరి ప్రసాద్ 15 అంశాలను ప్రవేశపెట్టగా 15 అంశాలను ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్‌తో ఆదివాసీ, చెంచుల అభివృద్ధి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆదివాసీ, చెంచు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి సంపూర్ణ అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీడీఓ మహబూబ్ దౌలా తెలిపారు. పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో మంగళవారం పీఎం జన్ మన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడీఓ మాట్లాడుతూ చెంచులందరికి పక్కా ఇళ్ళు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, రహదారులు, ప్రతి ఇంటికి విద్యుత్, అందరికి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ తాహీర్‌హుస్సేన్, ఎంఈఓ అనురాధ, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఏపీవో నిర్మల, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, వైద్య, ఆరోగ్య, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీ గోకుల కృష్ణ స్వామి దేవ స్థానంలో మంగళవారం జరిగిన శ్రీ కృష్ణాష్టమి ముగింపు వేడుకలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. యాదవ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు ఆమె ఆలయానికి వెళ్లి శ్రీ గోకుల కృష్ణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే అఖిలప్రియ పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు. డాక్టర్ వసంత, టీడీపీ పార్లమెంటు అధికార ప్రతినిధి బంగారు రాము యాదవ్, కౌన్సిలర్ పసల భారతి, గోకుల కృష్ణ దేవాలయం కమిటీ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, భాస్కర్ యాదవ్, యాదవ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కర్మ ఫలాలను తెలిపింది శ్రీ కృష్ణుడే : కోట్ల

విశాలాంధ్ర -డోన్: కర్మ ఫలాలను తెలిపింది శ్రీ కృష్ణుడేనని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం డోన్ పట్టణములో శ్రీ కృష్ణ జయంతి ఉత్సవాలను టీడీపీ యాదవ సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ఐటీఐ పక్కన శ్రీకృష్ణుని మందిరం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు లోకానికే దేవుడన్నారు. మనిషి చేసే పాపాలకు కర్మ ఫలితం, మంచి పనులకు పుణ్య ఫలాలను తెలియ చేసింది ఆయనే అన్నారు. డాక్టర్ సుంకన్న,వై లక్ష్మీనారాయణ యాదవ్, వెంకటనయునిపల్లి శ్రీనివాసులు, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, జడ్పీటీసీ రాజ్ కుమార్, సర్పంచ్‌లు అంబాపురం శ్రీనివాసులు, రామ్మోహన్ యాదవ్,కోదండ రామయ్య యాదవ్, పామయ్య, బద్దల కోదండ రాముడు, నాగేశ్వరరావు, గురుస్వామి, యాదవ్ రంగస్వామి, రంగనాథం,తిమ్మయ్య యాదవ్, ఏఎస్ఐ మురళీ కృష్ణ,బద్దల వెంకటేష్, కృష్ణమూర్తి, సీసం గుంతల రంగస్వామి, సుబ్బు యాదవ్, బబ్లు యాదవ్, వేల్పుల వెంకటేశ్వర్లు, శేఖర్ యాదవ్, ఎస్ఎన్ ప్రకాష్ యాదవ్, మల్లయ్య యాదవ్, టీచర్ రవి యాదవ్, రఘు, గంగరాజు, కురువ సంఘం నాయకులు రంగనాతమయ్య, కేసీ మద్దిలేటి, లక్ష్మన్న పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో బీసీ ఇందిరమ్మకు ఆహ్వానం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: శ్రీకృష్ణ పల్లకి ఊరేగింపు మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మకు త్రైత సిద్ధాంత సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు. మంగళవారం ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి సభ్యులు నాయుడు, అశోక్, హరి, రామకృష్ణారెడ్డి, నవీన్ తదితరులు బనగానపల్లెకి వెళ్లి బీసీ ఇందిరమ్మకు త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్ పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 4న కొలిమిగుండ్లలో శ్రీకృష్ణ పల్లకి ఊరు ఎరిగింపు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని ఆమెను కోరగా తప్పకుండా హాజరవుతానని సభ్యులకు తెలిపారు. ఆహ్వానం అందించిన వారిలో రామాపురం మద్దిలేటి, పేరుసోముల సురేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మరణానంతరం నేత్ర దానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ప్రతి వ్యక్తి మరణానంతరం నేత్రదానం చేస్తే అందుల జీవితాల్లో వెలుగు నింపిన వారు అవుతారని అంధత్వ నివారణ సంఘం కంటి వైద్యం నిపునులు డాక్టర్ జి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మహ దేవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఆంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో 39వ నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అంధత్వ నివారణ సంఘం కంటి వైద్య అధికారి జి.కృష్ణమోహన్ రెడ్డి హాజరై అంధత్వ నివారణ కార్యక్రమం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరము ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 15 రోజులపాటు నిర్వహిస్తారని సూచించారు. దేశంలో దాదాపు 15 మిలియన్ల మంది అంధత్వంతో బాధపడుతున్నారు. వీరిలో దాదాపు 6 నుంచి 8 మిలియన్ల వరకు కార్నియల్ బ్లైండ్నెస్ అనగా నల్లగుడ్డు అంధత్వముతో బాధపడుతున్నారని తెలిపారు. వీరిలో ముఖ్యంగా 8 లక్షల మంది చిన్నారులు కార్నియల్ అంధత్వంతో ఇబ్బంది పడుతున్నారనీ ఈ నేపథ్యంలోప్రతి ఒక్కరూ తమ మరణాంతరము తమ నేత్రాలను దానం చేస్తే అందత్వంతో బాధపడుతున్న వారికి తిరిగి మరల కంటిచూపును ప్రసాదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణ రెడ్డి, ఏఎన్ఎం, విమల, ఉపాధ్యాయులు అరుణ, అనిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖలీల్ బాష మృతి బాధకరణం

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని లాల్ మసీద్ కాలనీకి చెందిన షేక్ ఖలీల్ బాష (57సం) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మంగళవారం సాయంత్రం వారి ఇంటికి చేరుకొని ఖలీల్ బాష మృతికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు.

జనరల్ సెక్రెటరీగా చంద్రశేఖర్ ఏకగ్రీవం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: రాష్ట్ర గవర్నమెంట్ ఉద్యోగుల సంఘం ఆత్మకూరు తాలుకా సమావేశం నిర్వహించారు. జనరల్ సెక్రెటరీ చాంద్ బాష రిటైర్డ్ కావడంతో నూతన జనరల్ సెక్రెటరీగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌ని ఏకగ్రీవంగా తాలూకా ప్రెసిడెంట్ ఇల్లూరి బాలకృష్ణయ్య అధ్యక్షతన రాష్ట్ర గవర్నమెంట్ ఉద్యోగుల సంఘం సంఘ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర గవర్నమెంట్ ఉద్యోగుల సంఘం ఆత్మకూరు తాలూకా కల్లూరి పెద్ద మస్తానయ్య, శ్రీనివాసులు, సుదర్శనం, గుర్రప్ప, పి.రమణ, వెంకటరమణ గౌడ్, ధనలక్ష్మి, రమణమ్మ, రసూల్, పద్మావతి, జనార్ధన్, దస్తగిరి, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నిల్చున్న లారీని ఢీకొన్న మరోలారీ

విశాలాంధ్ర - చాగలమర్రి: పట్టణం గుండా సాగే 40వ జాతీయ రహదారిపై స్థానిక కూలూరు రస్తాలో నిల్చున్న వాటర్యాంకర్‌ను ఐచర్ వాహనం ఢీకొన్న ఘటనలో డ్రైవరు తీవ్రంగా గాయాలపాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక కూలూరు రస్తాలో జాతీయ రహదారిపై డివైడర్ మధ్యలో ఉన్న మొక్కలకు హైవే వాటర్ ట్యాంకర్ నీరు పడుతుండగా హైదరాబాదు నుంచి తిరుపతికి వెలుతున్న సింధు పార్సల్ సర్వీసు ఐచర్ వాహనం వాటర్ ట్యాంకు వెనుక వైపు ఢీకొంది. దీంతో డ్రైవరు రఫిద్దీన్ కాలు, చేయి విరిగి తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న హైవే అంబులెన్సు అక్కడి చేరుకుని క్షతగాత్రున్ని కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఈ విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. హైవే అంబులెన్సు సిబ్బంది బలరామ్, అబ్దుల్సలామ్, రాజులు వెంటనే స్పందించి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించడంలో స్పందించారు.

ఫ్రీ హెూల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయకండి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఫ్రీ హెూల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని ఫ్రీ హెూల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించారు. నిషేధిత ఆస్తుల జాబితాకు సంబంధించి సెక్షన్ 22ఏ పరిధిలోకి వచ్చు అసైన్డ్ భూములు, గవర్నమెంట్ ల్యాండ్స్, దేవాలయ భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారసత్వం ప్రకారం సంక్రమించే ఇంటి స్థలాలు, ఇండ్లు తదితర వాటికి లింక్ దస్తావేజులు లేనప్పుడు మండల తహశీల్దార్ లేదా మండల డెవలప్మెంట్ అధికారి వారిచే ధ్రువీకరణ పత్రము జారీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో పద్మజ, జిల్లా రిజిస్టార్ చెన్నకేశవరెడ్డి, సబ్ రిజిస్టార్‌లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ నోటి దురుసు తగ్గించుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : రైతుల ఉద్యమాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ కంగనా రౌత్ నోటి దురుసు తగ్గించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న మండిపడ్డారు. దేశంలో రైతు ఉద్యమాన్ని అణచి వేయకపోతే బంగ్లాదేశ్ పరిస్థితులు ఏర్పడతాయంటూ వ్యాఖ్యలు చేయడం ఆమె నోటు దురుసు ప్రవర్తనకు నిదర్శనమన్నారు. రైతు ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలనడం అధికార దాహంతో అన్నట్లుగా ఉందని సోమన్న ఆరోపించారు. దీనిపై ఏఐకేఎస్, ఎస్ కేయం ఆగ్రహం వ్యక్తం చేయడంతో బీజేపీ అధిష్టానం దిద్దుబాటుచర్యలకు దిగిందని, కంగనా రౌతు వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని అవి ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలని చెప్పుకొచ్చిందన్నారు. రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కంగనా రౌతు దేశ రైతులందరికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాలు, ప్రజలు, రైతులతో కలిసి కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్ధపడతామని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

స్త్రీ సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ సంబంధిత వ్యాధులపై మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుల ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ యు.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షుణలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ స్త్రీ వ్యాధి నిపుణుల డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ సృజన స్త్రీ సంబంధిత వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ప్రిన్సిపాల్ యు.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమన్నారు. ధనంపోతే తిరిగి సంపాదించుకోవచ్చు కానీ ఆరోగ్యం చెడిపోతే తిరిగి సంపాదించుకోలేమన్నారు. డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనుకాకుండా జీవనశీలిలో మార్పు తీసుక రావాలన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - డోన్ రూరల్: భూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు అని తహశీల్దార్ నాగమణి అన్నారు. సెప్టెంబర్ 3వ తేదీ నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఆయా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని నాగమణి తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో రైతుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ విభాగానికి చెందిన పలువురు ఉద్యోగులు అందుబాటులో ఉండి సూచనలు, సలహాలు ఇవ్వడం, భూమి కొలతలు, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు వంటి అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అమలు చేస్తామని నాగమణి తెలిపారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలం లోని గొట్లూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అన్నపు రెడ్డి జమాల్ రెడ్డి మంగళవారం తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. కలుగొట్లపల్లె నుండి గొట్లూరుకు వెళ్లే సుమారు 4 కిలోమీటర్ల రహదారి గుంతలు పడి, రాకపోకలకు అంతరాయం కలగడంతో సొంత నిధులతో జేసీబీ సహాయంతో గుంతలను పూడ్చి, రహదారికి ఇరువైపుల ఉన్న కంప చెట్లను తొలగించారు. టీడీపీ నాయకుడు జమాల్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - నంద్యాల : గణేష్ విగ్రహ నిమజ్జన మహోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా, శాంతియుత వాతావరణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగేలా ఇప్పటి నుండే పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సెప్టెంబర్ 11న స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద ఉన్న వినాయక ఘాట్‌లో గణేష్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు ఇప్పటినుండే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నంద్యాల పట్టణంలో గణేష్ మండపాల స్థాపనకు మున్సిపల్ కమిషనర్ నుండి, విద్యుత్ కనెక్షన్లకు ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. దాదాపు 500 వినాయక విగ్రహాలు నిమజ్జనం కానున్నట్లు అధికారులు వెల్లడిస్తున్న నేపథ్యంలో స్థానిక చిన్న చెరువు, కేసీ కెనాల్, కుందూ నది ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లకు ప్లాట్ ఫామ్, క్రేన్స్, లైటింగ్, బారి కేడింగ్, పుట్టిలతో స్విమ్మర్లు, వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్న చెరువు ప్లాట్ ఫామ్ బలహీనంగా ఉందని పటిష్టం చేసినందుకు చర్య తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఊరేగింపు ప్రదేశాల్లోని ముఖ్య కూడలి ప్రాంతాల్లో త్రాగునీటి వసతి ఏర్పాట్లతో పాటు ముమ్మర పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ రూట్ మ్యాప్ ప్రకారం గణేష్ విగ్రహాల ఊరేగింపుకు పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. డీఆర్వో ఎ.పద్మజ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఫరూక్‌పై కబ్జా ఆరోపణలు తగదు

- నశ్యం కుటుంబంలోని ఆస్తివివాదంలో ఫరూక్‌పై సాక్షిలో లేనిపోని అవాస్తవ రాతలు
- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాలలో ఓటమి జీర్ణించుకో లేకనే మైనార్టీ వర్గానికి చెందిన ఫరూక్‌పై అవినీతి అక్రమాల ఆరోపణలతో అక్కసు వెళ్లగక్కుతున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, ఎన్ఎండీ ఖుద్దూస్‌లు ఆరోపించారు. నంద్యాల పట్టణం రాజ్ టాకీస్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల రాజకీయాలలో ఒకే పార్టీలో ఉంటూ ఎన్నో ఉన్నత పదవులు పొందిన ప్రజాభిమానం కలిగిన నేత ఎన్ఎండీ ఫరూక్ అని, ప్రత్యర్ధి పార్టీలకు చెందిన వారు కూడా ఎన్ఎండీ ఫరూక్‌ను అభిమానిస్తారని, అలాంటి మచ్చలేని నాయకుడిపై అనవసరపు రాత లతో కథనాలు రాశారని విమర్శించారు. రూ.58 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడంటూ అసత్య ఆరోపణలతో రాసిన కథనంలో నశ్యం కుటుంబానికి చెందిన భూ వివాదంలో కోర్టులో ఉన్న వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించే విధంగా వాస్తవాలను దాచిపెట్టి కొందరి ప్రయోజనాల కోసం వకల్తా పుచ్చుకున్న బులుగు పత్రిక ఎన్ఎండి ఫరూక్ పై లేనిపోని ఆరోపణలతో ఖరీదైన స్థలాన్ని కబ్జా చేస్తున్నాడంటూ రోత రాతలు రాయడాన్ని నశ్యం కుటుంబ సభ్యులు ముక్త కంఠంతో ఖండించారు.

ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ నంద్యాలలో సర్వే నంబర్లు 700ఏ 7బీ, 700ఏ9కు సంబంధించి 4.16 ఎకరాల భూమిని భాగ పరిష్కార దస్తావేజులో భాగంగా 1953 లో నశ్యం జమాల్ సాహెబ్ వారసులైన నశ్య దస్తగిరి సాహెబ్, నశ్యం ఇబ్రహీం సాహెబ్, సారంబీ, జైనబ్బి అనే నలుగురు భాగ పరిష్కార దస్తావేజును రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకున్నారని, కాలక్రమేణా అనుభవరీత్యా ఫరూక్ మేనత్త సారంబి వారసులు తమకు వచ్చిన ఆస్తినిఅమ్మేశారన్నారు. సారంబీ వారసులు తమకు వచ్చిన ఆస్తిని అమ్మే సమయంలో నశ్యం జమాల్ సాహెబ్ వారసులైన నలుగురికి సంక్రమించిన ఆస్తికి సంబంధించిన వివరాల్లో 1953 డాక్యుమెంట్ లోని హద్దులను పేర్కొనకుండా, సారంబి వారసులు హద్దులను మార్చి కొనుగో లుదారులకు రిజిస్టర్ చేయించారని తెలిపారు. ఈ విషయంపై సారంబి వారసులు అమ్మిన ఆస్తికి సంబంధి ంచిన రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్లు 6591/2010, 6592/2010ను రద్దు చేయాల్సిం దిగా నశ్యం ఇబ్రహీం వారసులు, జైనబ్బి వారసులు కోర్టును ఆశ్రయించా రని ఖుద్దుష్ గుర్తు చేశారు. దీనిపై 2010లో రిజిస్టర్ అయిన భూమికి సంబంధించిన హద్దులు విషయంలో 1953 డాక్యు మెంట్ ప్రకారంగా లేవని, 2010లో డాక్యుమెంట్ ను రద్దు చేయాలంటే 1953లోని భాగ పరిష్కార డాక్యుమెంట్ ను సవరించాలని, ఆ పరిధి తమ కోర్టుకు లేదని పేర్కొంటూ, కోర్టు హద్దు మూడేళ్ల వరకే అని పేర్కొంటూ, 2010 రిజిస్టర్డ్ డాక్యుమెంట్ రద్దు పిటిషన్ ను కోర్టు రిజెక్ట్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని సారాంబి వారసుల దగ్గర నుంచి కొనుగోలు వ్యవహారం నడిపిన వెంకటన్న, బాల నారాయణ తదితరులు సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొనడాన్ని నశ్యం కుటుంబ సభ్యులందరూ తీవ్రంగా ఖండించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 28, ఆగష్టు 2024

రియలెస్టేట్ పేరుతో బారీ కబ్జాలు

- దేవుని మాన్యాలు,వక్ఫ్‌బోర్డు ఆస్తులు కూడా వదలి రియల్టర్లు
- మరో హైడ్రాగా మారిన కర్నూలు, నంద్యాల జిల్లాలు
- కబ్జా దారుల నుంచి భూములు విముక్తి చేయాలి : బైరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: వైసీపీ ప్రభుత్వం అధికారంలోఉన్న సమయంలో రియలెస్టేట్ వ్యాపారులు వారి కబ్జాలకు అడ్డుఅదుపు లేకుండా పోయాయని, వారికి నాటి ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల మద్దతు ఉందని హైదరాబాద్ హైడ్రా వలే కబ్జాల చేసిన భూములను తిరిగి స్వాదీనం చేసుకునేంత వరకు వదిలిపెట్టేది లేదని మాజీ ఎమ్మెల్యే టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రియలెస్టేట్ మోసగాళ్ళు, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, పారెస్టు అధికారులు కుమ్మక్కయి కోట్ల రూపాయల విలువ చేసే భూములు సజ్జల రామకృష్ణారెడ్డి, చౌరవతో వంక పోరంబోకులు, కేసీకెనాల్, దేవాదాయశాఖ, వక్ఫ్‌బోర్డు భూముల్లో వేంచర్లు వేసి విక్రయాలు చేశారని ఆరోపించారు. భక్తులు దేవునికి ధూపధీపనైవేద్యం కోసం భూములు ఇస్తే వాటిని కబ్జాచేశారని ఆరోపించారు. నగరంలోని రియలెస్టేట్ వ్యాపారులు బీకే సింగ్, క్రిష్ణకాంత్ లాంటి వారు, మరికొంత మంది నాయకులు, వారి అనుచరులు ఈ దందాలు చేశారని ఆరోపించారు. రెవెన్యూ అధి కారులతో కుమ్మకై భూముల సర్వేనెంబర్లు సైతం తారుమారు చేశారన్నారు. దీనికి బ్యాంకు అధికారులు సహకారం అందించారని తెలిపారు. దీనిపై అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఇప్పటికే తీసుకు పోయామని దీనిపై విచారణ చేయిస్తామ న్నారన్నారు. సెప్టెంబరు మాసంలో రెవిన్యూ సదస్సులు జరుతాయని ఆసదస్సులో బాధితులు, గ్రామస్తులు కబ్జా అయిన భూములపై రెవిన్యూ సదస్సులో పిర్యాదు చేయాలని కోరారు. కబ్జా చేయడంలో రికార్డులు తారు మారు చేయడంలో కర్నూలు, నంద్యాల జిల్లాలో నిష్ణాతులైన రియలెస్టేట్ వ్యాపారులు ఉన్నారని ఆయన ఆరోపించారు. సర్వేనెం .766/2 కల్లూరులో ఈశ్వ రాంజ నేయ స్వామి దేవస్థానం భూమిని బీకే సింగ్ సర్వే నెం 294, 295 పసుపుల గ్రామంలో 8.90 సెంట్లు, 295లో 3.60 సెంట్లు గంగమ్మదేవి భూములను, సర్వే నెం 319 3.18 సెంట్ల స్థలం నగరేశ్వరస్వామి పసుపుల భూము లను వసుంధరా హెూం పేరుతో, 764సర్వే నెంబరులో 6.75 సెంట్ల స్థలంను బీకే సింగ్, 763/2 50 సెంట్ల స్థలం బీకేసింగ్, సర్వేనెం 337లో 8.61 సెంట్లు నగరేశ్వర స్వామి దేవస్థానం భూమి, సర్వే 608,609 లో 20 ఎకరాలు వీరభద్రస్వామి దేవస్థానం స్థలం తోపాటు అనేక స్థలాలు బీకే సింగ్, క్రిష్ణకాంత్, నాయకులు కబ్జాచేశారని ఆరోపించారు. హంద్రీ స్థలంను అప్పటి పాణ్యం ఎమ్మెల్యే ఆక్రమించు కున్నారని ఆరోపించారు. కల్లూరు మండలంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. వీటన్నింటిపై విచారణ జరిపించి తొలగిం చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో కబ్జాలను హైడ్రా తొలగిస్తున్నట్లు కూడా ఇక్కడ తొలగిం చాలని కోరారు. వీటిని తిరిగి దేవస్థానంకు, నిజమైన లబ్దిదారులకు అప్పగించేంత వరకు ఉరుకునేది లేదని బైరెడ్డి హెచ్చరించారు.

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ అన్నారు. మంగళ వారం అంగన్వాడి టీచర్లకు ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ 1, 2, 3, తేదీలలో జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పేరుతో వేతనాలు పెంచక రోజురోజుకు పని భారం పెంచుతూ యాప్‌ల పేర్లతో తీవ్ర ఇబ్బందుల గురి చేస్తూ కార్మికుల శ్రమ దోచుకుంటుందన్నారు. తక్షణమే స్కీం వర్కర్లను, అసంఘటిత రంగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని అందుకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు వేదిక కానున్నాయని కార్మికులందరినీ ఏకం చేసేందుకు మూడు రోజులు సమావేశాలు విశాఖపట్నంలో జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి, జిల్లా ఆఫీస్ బేరర్స్ పార్వతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జయశ్రీ, తబసుమ్, ప్రసన్న, పర్వీన్, కవిత, అరుణ, సరస్వతి, భారతి, భాగ్య, సునంధ, మల్లిక, వరలక్ష్మి, సువర్ణ, జయశ్రీ, మార్తమ్మ, లక్ష్మీ ప్రసన్న, శ్రీదేవి, మాణిక్యమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకపత్రం అందజేత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ఎస్‌ఏపీ క్యాంపులోని సీఆర్ఆర్ఎంఎంసీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ 2020 మే 21వ తేదీన ఎ.మైఖేల్ మృతి చెందారు. వారి కుమార్తె ఎ.సుధా గ్రేస్ నగర పాలకలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్‌గా నియమితుల య్యారు. గురువారం నగరపాలక కార్యాలయంలో మేయర్ బీవై రామ య్య తన ఛాంబర్లో ఎ.సుధాకు నియామక పత్రాలను అందజేశారు. విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించి, సంస్థకు మంచి పేరు తెచ్చిపెట్టాలని సుధాకు మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, ఆర్ఓ ఇశ్రాయేల్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, కార్పొరేటర్లు విక్రమసింహా రెడ్డి, కృష్ణకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - హొళగుంద: జిల్లా పరిషత్ హై స్కూల్లో తొమ్మిదో తరగతి చదివే విద్యార్థి మైముదకు మంగళ వారం హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ బహుమతులు ప్రధానం చేశారు. ఆదోని రెడ్డి ఫంక్షన్ హాల్ జరిగిన ధారవాడ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు విజేతులైనందుకు బహుమతులు ప్రధానం చేసినట్లు హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ తెలిపారు. విద్యార్థులకు మోంటోతో పాటు ప్రశంస పత్రాన్ని అందించామన్నారు. విద్యార్థులు చిత్రలేఖనంలో మంచి ప్రతిభ అనుభవించినందుకు అభినందించారు. ఉపాధ్యాయులు తిప్పేస్వామి పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయండి : సీపీఐ

విశాలాంధ్ర - నందవరం: మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో పలు కాలనీల్లో పాత సీసీ రోడ్లు, పంచాయతీ ఆర్అండ్‌బీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, మండల కార్యదర్శి జె.గిడ్డయ్య, రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్పలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగా పాత రోడ్లను మరమ్మత్తు చేపట్టలేక, డ్రైనేజీలు ఏర్పాటు చేయక ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు చేసింద న్నారు. మరి ఇప్పటికైనా అధికార టీడీపీ, బీజేపీ జనసేన కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని కాంచిస్తూ క్రొత్తగా సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నందవరంలో బీసీ కాలనీ, బంగారమ్మ వీధి కాలనీలో పరిశీలన చేప ట్టారు. ఈ కార్యక్రమంలో ముని, భీమన్న బంగారి, చిన్న రాముడు, మల్లేష్, రామలింగడు, ఐకొండ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి చేయాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు క్రైం: నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వినాయక చవితి, దసరా వంటి పండుగలను ప్రజలు ప్రశాంతవాతావరణంలో జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విగ్రహాల దగ్గర సిసి కెమెరాలు, కాపాల ఒకరు ఉండే విధంగా వినాయక విగ్రహాల నిర్వహకులు చర్యలు తీసుకునే విధంగా చేయాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, డీఎస్పీలు జె.బాబు ప్రసాద్, కె.శ్రీనివాసాచారి, వెంకట్రామయ్య, సోమన్న, ట్రైనీ డిస్పీ ధీరజ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పంటను పరిశీలించిన ఏడీఏ

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని తిప్పనూరు, వేముగోడు, పుట్టపాశం, రైతు సేవ కేంద్రాలను, ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, గోనెగండ్ల మండల వ్యవసాయ అధికారిని హేమలత, సందర్శించడం జరిగినది. రైతు లందరు తప్పనిసరిగా సెప్టెంబర్15 వ తేదీ పంట నమోదు, ఈకేవైసీ చేపించుకోవాలని పంట నమోదు చేయించుకుంటే పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ వర్తిస్తాయని వారు తెలిపారు. అనంతరం వేముగోడు గ్రామంలోని, వైష్ణవి ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్‌ని తనిఖీ చేయడం జరిగినది.

అన్నా క్యాంటీన్‌లు, జైళ్లల్లో ఖైదీల కంటే అధ్వనంగా సంక్షేమ వసతి గృహాలు : ఎస్.మునెప్ప

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కర్నూలు నగరంలో ధర్నా చౌక్ నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన రిలే దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్షను ఉద్దేశించి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు సోమన్న, ఎస్.షాబీర్ బాషలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లలో విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్, ట్రాంకు పెట్టెలు, ఖాళీగా ఉన్న కుక్, కామాటి, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాల న్నారు. హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, జిల్లా వ్యాప్తంగా మూసివేసిన హాస్టల్స్ పున ప్రారంభించాలని 27, 28, 29 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన దీక్షలకు పిలుపు నివ్వడం జరిగిందన్నారు, జిల్లా కేంద్రంలో నేడు నిరసన దీక్షను చేపట్టామన్నారు. రాష్ట్రప్రభుత్వం హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు రోజుకి రూ.33 మాత్రమే ఇస్తారని, అన్నా క్యాంటీన్లో ఒక వ్యక్తికి రోజుకి రూ.90 ప్రభుత్వం ఖర్చు పెడుతోందన్నారు, జైల్లో ఉన్న ఖైదీకి ఒక రోజుకు రూ.75 రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. దేశానికి దిశాదశ చూపే విద్యార్థులపై రాష్ట్రప్రభుత్వం సవతి ప్రేమ చూపడం ఎంతవరకు సమంజసమన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. నిరాహార దీక్షలకు సీపీఐ నగర కార్యదర్శి పి.రామ కృష్ణ రెడ్డి, ఏఐ వైఎఫ్, ఏపీ మహిళా సమాఖ్య, డీహెచ్ పీఎస్, ఏఐటీయూసీ, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా వచ్చి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఏఐఎస్ఎఫ్ చేసే ప్రతి ఆందోళన కార్యక్రమంలో ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. ప్రజాసంఘ నాయకులు లలితమ్మ, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శ్రీరాములు గౌడ్, బీసన్న, శ్రావణి, భారతి, పాల్గొని మాట్లాడారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్, విజేంద్ర, రంగస్వామి, శరత్, వీరేష్, దస్తగిరి, శ్రీకాంత్, నగర కోశాధికారి, అశోక్, నగర నాయకులు మధు, సాబీర్, వినయ్, కర్ణాకర్, హర్ష, చరణ్, మనోజ్, మహిళా నాయకులు :ప్రియా, సాదియా, మరియు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో దీక్షను విరమించడం జరిగింది.

రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సెప్టెంబర్ 3,4,5, తేదీల్లో విజయవాడలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసులు, కారుమంచి డిమాండ్ చేశారు. మంగళ వారం సీఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ కర్నూలు నగర ముఖ్య నాయకుల సమావేశం నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు, కారుమంచి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని, పాలకులు నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైపల్యం చెందారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తూ ఉన్న ఉద్యోగాలనే ఊడకూడదు నిరుద్యోగ భారతంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు నిరుద్యోగులతో దోబూచులాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, వైసీపీ వారు కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని లెక్కలు చెప్పి ఊదలగొట్టే ఉపన్యాసాలు ఇస్తూ నిరుద్యోగుల ఓట్లను కొల్లగొడుతూ తీరా అధికారం చేపట్టిన తర్వాత వారి చెప్పిన లెక్కలను ఎవరు భర్తీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నిరుద్యోగులపట్ల పాలకుల ద్వంద్వ వైఖరిని వెలుగెత్తి చూపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఆ బాధ్యతను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. పాలకుల విధానాలను ఎండ కడుతూ యువతలో చైతన్యం కల్పించడం కోసం సెప్టెంబర్ 3, 4, 5 తేదీల్లో విజయవాడలో రాష్ట్రస్థాయి వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని, ఈ వర్క్ షాప్‌కు జిల్లా నలుమూలల నుండి ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య నగరనాయకులు చంటి, భాశీం, సయ్యద్ శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో శివార్ కాలనీల ప్రజలకు కనీస సౌకర్యాలు కరువాయే

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు గ్రేడ్-1 మున్సిపాలిటీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కరువాయాయని, తక్షణమే శివారు ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య పట్టణ సమితుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ పట్టణ కార్యదర్శిజి.రంగన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు చెల్లిస్తున్న ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని వారు తెలిపారు. పట్టణ అభివృద్ధి అంటే చెట్లు నాటడం, కలర్ లైట్లు వేయడం కాదన్నారు. శివారు ప్రాంతా లైన సంజీవి నగర్, రాఘవేంద్ర కాలనీ, లక్ష్మీపేట, మిలిటరీ కాలనీ, శివన్న నగర్, మైనారిటీ కాలనీ, ఎస్సీ కాలనీ, చంద్రయ్య కొట్టాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్ లైన్లు, విద్యుత్ స్తంభాలు లేక కాలనీ ప్రజలు మానసిక శోభ అనుభవి స్తున్నారన్నారు. అనంతరం అనేక సమస్యలతో కూదు కున్న వినిత పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఈరమ్మ, సీపీఐ సీనియర్ నాయకులు దాదావలి, కేసీ జబ్బార్, తిమ్మ గురుడు, వీరేష్ మాలిక్, మల్లికార్జున గౌడ్, రాము, జయరాం, హనుమంతు, ఇస్మాయిల్, రామాంజనేయులు, సుంకన్న, నరసింహులు, కాజా, గోపాల్, నరసింహ, వీరాంజిగౌడ్, వీరేంద్ర, నారాయణ, శంకర్, శ్రీరామ్, బాష, నాగప్ప, బాలు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు హసీనా, జుబేదా, పర్వీన్, సుజాత, నాగివేనమ్మ వాణి, లక్ష్మి, పద్మ, అంజనమ్మ, మునెమ్మ, వెంకటలక్ష్మి, శంకరమ్మ పాల్గొన్నారు.

ఓపీఎస్ సాదించుకోవడమే అజెండా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన కోరిక ఓపీఎస్ విధానాన్ని సాధించుకోవడమే ప్రధాన అజెండాగా మలుచుకోవడం జరిగిందని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవి, భీమరాజు తెలిపారు. మంగళవారం నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సీనియర్ నాయకులు లోక్య నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకాన్ని ఎస్టీయూ సంఘం తిరస్కరిస్తుందన్నారు. రెండు దశాబ్దాల క్రితం రద్దు చేసిన పాత పెన్షన్ పథకాన్నే తిరిగి చేపట్టాలని డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం యూపీఎస్‌ను తెరపైకి తెచ్చి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఓపీఎస్ కింద 20 సంవత్సరాల సర్వీసు ఉంటే పూర్తి పెన్షన్ వచ్చేదన్నారు.ఎన్‌పీఎస్ కంటే యూపీఎస్ మెరుగైనది కావచ్చునని, కానీ అది భాగస్వామ్య పథకమేనన్నారు. మోడీ నేతృత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయా ఉదారవాద ముసుగులో క్రోనీ క్యాపిటల్ ప్రయోజనాలను పరిరక్షిస్తోందన్నారు. పెన్షన్‌దారులకు పెన్షన్, డీఏల చెల్లింపులో అసాధారణ జాప్యం జరగవచ్చని అభిప్రాయపడ్డారు. అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజా సతీష్, ప్రసాద్, విజయ్, ఉరుకుందప్ప ప్రహ్లాద, నాగేష్, సుధాకర్ బాబు, వెంకట రామిరెడ్డి, శ్రీరాములు మారయ్య పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పట్టణంలో గీతా నగర్‌లోని గీతా మందిరము నందు కమిటీ సభ్యులు ఎర్ర కోట అంవయ్య, చెన్నారెడ్డి, ఉరుకుందప్ప, ఓబులపతి, దేవకి అమ్మ, పెద్దయ్య, లక్ష్మన్న, నాగరాజు, సురేష్‌ల ఆధ్వర్యంలో వేదంపండితులు గీతా మందిర్ ప్రధానార్చకులు బలకుంది విష్ణువర్ధన్ శాస్త్రి ఋగ్వేద పురోహితులు వేద మంత్రాలు మధ్య, గురు స్థానంలో ఉండే శ్రీశ్రీశ్రీ అవ్యక్త నంద స్వాముల వారు ఆశీస్సులతో శ్రీమద్భగవద్గీత అష్టాదశ అధ్యాయములు 18 అధ్యాయములు రోజుకోక అధ్యాయముల చే,శ్రీ వెంకటసాయి దేవాలయం భక్తబృందంచే ఉత్సవ కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమ నిర్వాహకులు వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు బలకుంది విష్ణువర్ధన్ శాస్త్రి మాట్లాడుతూ ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం విశేష అలంకరణములు, గోమాత పూజ, హెూమములు, ఉట్టి కొట్టు కార్యక్రమం, రథోత్సవ ఊరేగింపు వైభవోపేతంగా నిర్వహించామని,వచ్చిన భక్తులకు మధ్యాహ్నం భక్తుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సాయంత్రం గీతా మందిరం నందు గురు స్థానంలో ఉండేటువంటి శ్రీ శ్రీ శ్రీ అవ్యక్త నంద స్వాముల వారు ఆశీస్సులతో శ్రీమద్భగవద్గీత అష్టాదశ అధ్యాయములు ఆగస్టు 31వరకు శ్రావణమాసం చివరి రోజున భగవద్గీత యజ్ఞములు సమాప్తం ముగియనున్నదని, అత్యంత పరమ పవిత్రమైన శ్రావణమాసంలో వాళ్ల మనోభీష్ట కార్యం నెరవేర్చుకోవడానికి, సకాలంలో వర్షాలు పాడిపంటలు సమృద్ధిగా ఉండి లోకమంతా క్షేమంగా ఉండాలని, లోక కళ్యాణం కోసం ఈ మహా యజ్ఞం నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : బతుకుతెరువు కోసం ఉన్న ఊరు వదిలి పట్టణాలకు చేరిన వడ్డే అంజి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మండల పరిధిలోని నది తీర గ్రామమైన గుడి కంబాలి గ్రామానికి చెందిన వడ్డే బుజ్జమ్మ కుమా రుడు చదువు చదవలేక చిన్న వయసులోనే ఉన్న ఊరు వదిలి బెంగళూరుకు బతుకుదెరువు కోసం వెళ్లాడు. మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. తల్లి బుజ్జమ్మ చిన్న వయసులోనే కుమారుడు చనిపోవడంతో కన్నీరు మున్నీరు అయింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

దొంగను పట్టించిన సిబ్బందికి మేయర్ అభినందనలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: 23వ వార్డు శ్రీరామ్ నగర్ క్వార్టర్స్ నందు దొంగను పట్టించిన మున్సిపల్ సిబ్బందిని నగర మేయర్ బీవై రామయ్య అభినందించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో శానిటేషన్ సెక్రటరీ ఏంజల్ ప్రణీత, మేస్త్రి సురేష్, కార్మికురాలు శిరీషలను మేయర్ సత్కరించారు. ఈ నెల 22న శ్రీరామ్ నగర్ క్వార్టర్స్ నందు ఒంటరిగా నివాసముంటున్న ఓ మహిళ ఇంట్లోకి చొరబడి సెల్‌ఫోన్ తస్కరించి పారిపోతుండగా, మున్సిపల్ సిబ్బంది వెంబడించి, చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు పట్టించారు. వారిని మంగళవారం మేయర్‌తో స్థానిక కార్పొరేటర్ కటారి పల్లవి అభినందించారు. ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, కార్పొరేటర్లు విక్రమ సింహా రెడ్డి, కృష్ణకాంత్ రెడ్డి, స్థానిక వార్డు నాయకులు కటారి సురేష్ పాల్గొన్నారు.

29 నుంచి ఇసుక బుకింగ్ కౌంటర్లు ప్రారంభం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ కలెక్టర్ రంజిత్ బాష అధ్యక్షతన ఇసుక బుకింగ్ కౌంటర్లను ప్రారంభిస్తున్నట్టు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ విలేకరులకు తెలిపారు. కర్నూలు నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు సమీపాన జిల్లా గనుల భూగర్భ శాఖ కార్యాలయంలో ఒక కౌంటర్, సి.బెళగల్ మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలోని గ్రామ సచివాలయంలో మరో కౌంటర్‌ను 22న ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కౌంటర్లలో ప్రతిరోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

అక్రమ మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర-మంత్రాలయం: మండలంలోని రచ్చుమర్రి గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం వాగులోని మట్టిని సుంకేశ్వరి గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. దీని ద్వారా గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ఆయకట్టు పెను ప్రమాదానికి ముప్పు కానుంది. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వాగులోని మట్టిని విచ్చలవిడిగా ఆయా గ్రామాల్లోని రైతులు దగ్గర నుంచి ట్రాక్టర్‌కు రూ.10 వేల నుంచి రూ.15 వేల చొప్పున మట్టిని విక్రయిస్తున్నట్లు చుట్టపక్కల రైతులు చెప్పినప్పటికీ టాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాక్టర్లో యజమానులపై చర్యలు తీసుకుంటారా, లేదా అన్నది రైతులలో చర్చనీయాంశమైంది.

విజయవంతమైన వైద్య శిబిరం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. న్యాయవాదులు, అడ్వకేళ్లు, క్లర్కు న్యాయ ఉద్యోగస్తులకు ఉచిత వైద్య శిబిరం కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో గుండె వైద్య నిపుణులు డాక్టర్ జి.సందీప్ కుమార్, జనరల్ మెడిసిన్ వైద్యనిపులు డాక్టర్ వై.దివ్యలత ఓపీలను చూశారు. ఇద్దరు కలిసి దాదాపు 400 మంది ఓపీలను చూశారు. బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ టెస్ట్ ఉచితంగా నిర్వహించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కోసిగి: ప్రస్తుత సమాజంలో రోజు రోజుకు మానవ ఆరోగ్యం క్షీణించి పోతుందని, ఎప్పటికప్పుడు మేల్కొని మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రాల యం నియోజకవర్గ ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి అన్నారు. మంగ వారం స్థానిక మౌంట్ కార్మెల్ పాఠశాల ఆవరణలో కోల్మన్ పేట గ్రామానికి చెందిన ఫాదర్ బాల యేసు లోకదళ్ అధ్య క్షతన నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కర్నూలు ఆర్ఆర్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రముఖ డాక్టర్లు బాల మద్దయ్య, రాహుల్, రోహిత్, రాఘవేంద్రరావు, సుగుణ పాల్గొని చికిత్సలు నిర్వహించారు. సూపర్ స్పెషా లిటీ వైద్యుల సహకారంతో న్యూరాలజీ, మెదడు, నడుము, నొప్పులు, నరాల బలహీనత, పక్ష వాతం, స్ట్రోక్, వణుకుడు, ఎముకలు, వెన్ను పూస సంబంధిత సమస్యలు కలవారు చికిత్స చేయించు కున్నారు. ఎండోస్కోపీ, షుగర్ టెస్టులు, పంటి, చిగురు సమస్యలు ఉన్నవారు చికిత్సలు పొందారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల వైసీపీ ఇన్చార్జి మురళి రెడ్డి, ఎంపీపీ ఈరన్న, ఫాదర్ కేడి జోసెఫ్, ఫాదర్ జోజి మైఖేల్, కర్నూలుకు చెందిన కృష్ణా రెడ్డి, వైసీపీ నాయకులు, ఇతర ప్రముఖులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

బహిరంగ ప్రకటన - ఆంధ్రప్రదేశ్ రీజియన్ లో బ్రాంచీల మూసివేత

మేము 27-11-2024వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మూసివేస్తున్నామని తెలియజేయుచున్నాము

బ్రాంచ్	బ్రాంచీల చిరునామాలు
హిందూపూర్	1వ అంతస్తు, యూనిట్ నెం.9/1/39, బిటి కాంపౌండ్, మోర్ సూపర్ మార్కెట్ ప్రక్కన, హిందూపూర్, అనంతపూర్ జిల్లా, ఎ.పి.-515201.
రాయచోటి	1వ అంతస్తు, మదనపల్లి రోడ్ దగ్గర బిల్డింగ్, కడప జిల్లా, రాయచోటి, ఆంధ్రప్రదేశ్ 516269.
ధర్మవరం	1వ అంతస్తు, డి.నెం 2-54, శారదా నగర్ వద్ద భవనము, ధర్మవరం, ఆంధ్రప్రదేశ్ - 515671.

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయటమైనది ఖాతాదారులు అందరు దయచేసి గమనించగలరు.

సం/- అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పేరుకే మండల సమావేశం... అంతా ఉత్తుత్తే..

కన్నుల పండుగగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు

- రథోత్సవంలో ఊరేగుతున్న శ్రీకృష్ణ విగ్రహం
- లక్ష రూపాయల చెక్కును అందించిన గాజుల ఉమాకాంత్ కుటుంబ సభ్యులు
- జయంతి వేడుకల్లో పాల్గొన్న వైకుంఠం జ్యోతిలు

విశాలాంధ్ర- ఆలూరు : ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మంగళవారం ఉదయం స్వామి వారికి గో పూజ, కుంకుమార్చన, మహా మంగళహారతులు ఇచ్చి నైవేద్యాలతో భక్తులకు ప్రసాదాలు అందించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి, ఆలూరు టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతిలు గ్రామానికి చేరుకొని శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన గాజుల ఉమాకాంత్ కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు స్వామి వారి దేవాలయం నిర్మాణంకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ భగవానుడు సర్వాంతర్యామి అని ప్రపంచంలో అందరి కష్ట సుఖాలు ఆయనకు తెలుసునని అన్నారు. కలియుగంలో అధర్మం ఎప్పుడు మితి మీరుతుందో అప్పుడు అవతరిస్తానని చెప్పారని. ఆయన బోధించిన గీతాసారాంశం నుండి మానవులు ఎలా జీవించాలో చక్కగా తెలిపారని అన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రంగస్వామి యాదవ్, రాంనాథ్ యాదవ్, అశోక్, నరసన్న, అంజినయ్య, యంకన్న, నరసప్ప, హనుమంతు, నాగేష్, ఈరప్ప, యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

- తూతూ మాత్రంగా సాగిన సర్వ సభ్య సమావేశం
- సమావేశాన్ని గంటలోనే ముగించిన అధికారులు
- సమస్యలపై గళంమెత్తని ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - మిడుతూరు: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. మంగళవారం మండల కేంద్రమైన మిడుతూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. నామమాత్రంగా సమావేశాన్ని నిర్వహిస్తూ ఒక్క గంటలోనే సమావేశాన్ని ముగించడంతో ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు అవాక్కై పేరుకే సమావేశం అంతా ఉత్తుతే అంటూ చర్చించుకోవడం గమనార్హం. మండలంలోని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితర ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన ప్రజా ప్రతినిధులు ఒక్కరు కూడా గళం వినిపించకపోవడం విశేషం. ముందుగా వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు తమ నివేదికలను వివరించారు. ఉపాధి హామీ పథకం పనులు విద్య, తాగునీటి, విద్యుత్, పొదుపు సంఘాలు, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, హౌసింగ్ గ్రామ పంచాయతీల గురించి అధికారులు వివరించారు. రోడ్లు గుంతలు గుంతలుగా ఉన్నాయని పైపాలెం- కడుమూరు రహదారి అధ్వానంగా ఉందని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు వేయాలని అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా డీఈఈ ఘని బాబు మాట్లాడుతూ నాగలూటి-కడుమూరు (వయా పైపాలెం) రోడ్డుకు నాబార్డు నిధులు మంజూరు అయ్యాయని పీటీఆర్ బ్రదర్స్ అనే వారికి అగ్రిమెంట్ ఇచ్చారని 10 రోజుల్లో వారు రోడ్డు పనులు మొదలు పెడతారని అన్నారు. పారుమంచాల నుండి రోళ్ళపాడు గ్రామానికి నిధులు మంజూరయ్యాయి. నందికొట్కూరు- పారుమంచాల(వయా తిమ్మాపురం) రోడ్డుకు మట్టి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినట్లయితే పరిష్కరించే విధంగా అధికారులు ముందు ఉండాలని ఎంపీపీ,ఎంపీడీవో జి.నాగ శేషాచల రెడ్డి అన్నారు.రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తానని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన రైతులు పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల: మండలంలో పండ్ల తోటలను సాగుచేసిన రైతు లు పంట నమోదు తప్పని సరిగా చేయించు కోవాలని హార్టికల్చర్ అధికా రిణి ధరణి తెలిపారు. మంగళ వారం మండలంలోని అబ్దు ల్లాపురం ఎస్.చెన్నంపల్లి కొలిమిగుండ్ల గ్రామాల్లో పండ్ల తోటల ఈ పంట నమోదును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ధరణి మాట్లాడుతూ ఆయా గ్రామాలలో చీని, అరటి, నిమ్మ తదితర పండ్ల తోటలతో పాటు మిరప, కూరగాయలు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. పంట నమోదు వలన ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ, పంట నష్ట పరిహార పరిహారం ఇతర పథకాలు వర్తిస్తాయని తెలిపారు. పండ్ల తోట రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట నమోదు కార్యక్రమంలో వీఏఏలు శ్రీధర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజల మధ్య ఉంటూ నేరాలు జరగకుండా చూస్తూ ఫ్రెండ్లీ పోలిసింగ్‌పై దృష్టి ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌పై పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ చట్టపరిధిలో నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణంలో, గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలు, ముఖ్యమైన కూడళు , పట్టణ శివారులలో నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. హైవే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. హైవే మొబైల్స్ సహకారంతో హైవేలలో జరిగే దొంగతనాలపై నిఘా ఉంచి, నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సంతోష్, ఆళ్లగడ్డ డీఎస్పీ రవికుమార్, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మురుగునీరు వెళ్ళేందుకు మార్గం చూపండి సార్

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: పాఠశాలలో 252 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. మురుగు నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేక విద్యార్థినిలు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కరించాలంటూ తహశీల్దార్ శ్రీనివాసులును ఎస్ఓ అంజనమ్మ అభ్యర్థించారు. మంగళవారం మండల పరిధిలోని పుచ్చకాయపల్లె కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తహశీల్దార్, ఈవోపీఆర్డీ మహేంద్రారెడ్డిలు సందర్శించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు, విద్యా పరిమాణాలపై ఎస్ఓను ఆరాతీశారు. వేసవికాలం వస్తే మంచినీటి సమస్య నెలకొంటుందని, ప్రస్తుతం విద్యార్థినిలు అవసరాలకు వినియోగించిన వృధా నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేక పాఠశాల పక్కనే నిలిచి పోతున్నాయన్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని, విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఆర్‌బీఐ క్విజ్

విశాలాంధ్ర - నంద్యాల : రిజర్వ్ బ్యాంక్ స్థాపించి 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్‌బీఐ90 క్విజ్ పేరుతో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఆర్‌బీఐ దేశ వ్యాప్తంగా క్విజ్‌ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఆర్‌బీఐ90 క్విజ్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. డీఆర్వో ఎ.పద్మజ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో రిజర్వ్ బ్యాంక్, ఆర్థిక పర్యావరణ వ్యవస్థ గురించి మరింత అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు ఈ క్విజ్ సహాయపడుతుందన్నారు. ఆర్థిక ప్రవర్తనను పెంపొందించుకోవడం, డిజిటల్ ఫైనాన్షియల్ ఉత్పత్తుల సురక్షితమైన వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. క్విజ్‌లో నాలుగు దశలు ఉంటాయని, రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయి విజేతలకు రూ.లక్ష నుండి రూ.10 లక్షల వరకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయబడతాయన్నారు. క్విజ్‌లో పాల్గొనే విద్యార్థులు ఆర్‌బీఐ90 క్విజ్.ఇన్ ఆన్లైన్‌లో సెప్టెంబర్ 17 వరకు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

ఉరుకుంద హుండీ ఆదాయం కోటి రూపాయలు

విశాలాంధ్ర- కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఉరుకుంద ఈరన్న స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి, పట్టెం గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏడు రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు లో హుండీ ద్వారా 1,00,09,030 రూపాయలు, నిత్య అన్నదానం హుండీ ద్వారా,6,68,500 రూపాయలు, 8 గ్రాముల బంగారం ,22 కేజీల 400 గ్రాముల వెండి వచ్చినట్లు హుండీ పర్యవేక్షణ అధికారి ఎస్ వెంకటేష్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ సేవా సమితి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ చీఫ్ ఫెస్టివల్ అధికారి పాండురంగారెడ్డి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థాన పర్యవేక్షకులు, కౌతాళం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం - బడి పిల్లలకు శాపం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం వలన బడి పిల్లలకు శాపంగా మారిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ లింగాల స్వాములు మాదిగ అన్నారు. మంగళవారం మండలం లోని మల్లెం గ్రామంలో పాఠశాలకు వెళ్లే బ్రిడ్జి దగ్గర విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. మంగళవారం స్వాములు మాట్లాడుతూ మండ్లెం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు వెళ్లే దారిలో నేషనల్ హైవే రోడ్డు నిర్మిస్తున్నారని, రోడ్డు ప్రక్కన జిల్లా పరిషత్ హై స్కూల్ ఉండడం వలన హైవే అధి కారులు బడి పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు గాని బ్రిడ్జి వెడల్పు లేకుండా తక్కువ హైటు నిర్మించారని తెలిపారు. తక్కువ హైట్ ఉండడం వలన వర్షపు నీరు బ్రిడ్జి కింద నిలిచిపోయి పిల్లలు దాటి వెళ్లాలంటే నడుముల లోతు నీరు నిలువ ఉండడం వలన బడి పిల్లలు వెళ్లలేక ఆ బురదలో నడవలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి కింద నీరు లేకుండా బ్రిడ్జిని హైట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. నేషనల్ హైవే అధికారులు స్పందించని పక్షంలో విద్యా ర్థుల తల్లిదండ్రులను ఏకం చేసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని హెచ్చరించారు.

తహాశీల్దార్‌ను సన్మానించిన బంజారా సేవా సంఘం

విశాలాంధ్ర - బనగానపల్లె : ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జిల్లా అధ్యక్షులు హెచ్.కృష్ణా నాయక్ తహాశీల్దార్ కార్యాల యంలో తహాశీల్దార్‌ను కలిసి పూలమాలతో సన్మానించడం జరిగింది. గిరిజనుల జానాభాను, నియోజవర్గంలోని గ్రామాలను గురించి వివరించారు. గ్రామాల్లో ప్రజలకు అందరికి అవసరమైనా సమస్యలనూ వెంటనే పరిష్కరించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు తిరుపతి నాయక్, వెంకటేష్ నాయక్, దేవనాయక్, శ్రీరామ్ నాయక్, మద్దిలేటి నాయక్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మండల సభ్యత నమోదు

విశాలాంధ్ర - హొళగుంద : మండల సభ్యత నమోదు కార్యశాల మండల అధ్యక్షుడు ఏఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి జిల్లా సభ్యత నమోదు ప్రముఖ్ మురళి నాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ కో ప్రముఖ్ కోటి యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో ప్రపంచంలోనే 12 కోట్లు పైగా పార్టీ సభ్యులు ఉన్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ప్రతి మండలంలో బూతు స్థాయిలో బూతుకు 200 మంది చొప్పున సభ్యత్వం నమోదు చేయాల్సిందిగ పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ రామలింగ, మండల ప్రధాన కార్యదర్శి ఉలి గన్న, మహేష్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేటీ మెంబర్ జక్కన చారి, మండల వైస్ ప్రెసిడెంట్ వీరేష్, బెనకప్ప, కలప్ప ఆంజనేయ,మండల బీజేవైఎం అధ్యక్షుడు బసవ, చిన్న, దుర్గాప్ప రామాంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జై గౌడ్, రాజా, తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో చోరీ..

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలో పాండురంగ స్వామి దేవాలయం సమీ పాన నాగేంద్ర కిరాణా షాప్ సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రూ.1.35 లక్షలు అపహరించినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. నాగేంద్ర కిరాణా షాపు ఉదయం నుండి రాత్రి వరకు నిర్వహించుకొని రాత్రి తాళాలు వేసి ఇంటి కెళ్లేవాడు. అందులో భాగంగానే సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు షాపును నిర్వహించి షాపులో రూ.1.35 లక్షల నగదు షాపులో పెట్టి తాళం వేసి ఇంటికి వెళ్ళాడు. అయితే సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు షాపు తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రూ.1.35 వేపేలు తీసుకువెళ్లారని మంగళవారం ఉదయం షాపు షాపుకు వచ్చి చూడగా షాపు తాళాలు పగలగొట్టడం గమనించిన నాగేంద్ర స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. నాగేంద్ర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

సాండ్ బుకింగ్‌లో పనులు చేసే అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర - జిల్లా పరిషత్: ఇసుక బుకింగ్ పనులు చేసే అధికారులు, సాండ్ స్టాక్ దగ్గర ఉండే అధికారులు, ఇంచార్జ్ అధికారులు తదిత రులకు మంగళవారం జిల్లా గనుల భూగర్భ శాఖ కార్యాలయం ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ వారితో మాట్లాడుతూ స్టాండ్ బుకింగ్ ఏ విధంగా చేయాలి, రాయల్టీ ఫారం ఏ విధంగా రాయాలన్న విషయాలపై చిన్నపాటి శిక్షణ కల్పించారు. నేటి నుంచి ఇసుక బుకింగ్ మొదలు పెడుతున్నట్టు ఆయన తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలోని రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక గణేష్ ఆగ్రో ఎంటర్ప్రైజెస్, శ్రీలక్ష్మీ ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా మందులను ఎక్కువ ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రసాయనక ఎరువులను రైతులకు నిర్ణీత ధరలకు మించి ఎక్కువ ధరలకు విక్రయించిన యెడల, వారి లైసెన్సులు రద్దు చేస్తామని మండలంలోని డీలర్లు అందరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు తులసిరెడ్డి, సాయిరత్నం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు తెలిపారు. మంగళవారం మండలం పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయం-5 నందు రవ్వలకొండ సమీపానగల ఏపీ మోడల్ బాలికల స్కూల్, మహాత్మ జ్యోతి బాపూలే గురుకులం స్కూల్, బీసీ బాయ్స్ హాస్టల్ నందు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన మెడికల్ ఆఫీసర్ శివశంకర్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఎంపీహెచ్ ఈఓఎన్ వెంకటేశ్వర్లు, ఎంఎల్ హెచ్‌పీఎస్ రమేష్, ఆరోగ్య కార్యకర్త గ్రేషమ్మ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

విశాలాంధ్ర - రుద్రవరం: పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన స్థానిక ఎంపీడీవో మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని, తరగతి గదులను, మరుగుదొడ్లను, వంటశాలను, త్రాగునీటి సౌకర్యాన్ని, పాఠశాలకు చెందిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే లాగా విద్య నందించాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో రాజీ పడకుండా నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. ఈయన వెంట పంచాయతీరాజ్ శాఖ ఏఈ వెంకట రాముడు, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఉన్నారు.

మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తున్న ఉత్సవ కమిటీ

విశాలాంధ్ర - బనగానపల్లె: గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను నిర్వహిం చేందుకు ఏర్పాట్లపై ప్రత్యేక నిఘా ఉంచి అన్ని శాఖల అధికారులను కలుపుకొని విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డిలు తెలిపారు. మంగళవారం వారు పాత్రికేయులతో మాట్లాడారు. పట్టణ, మండల గ్రామాలలో వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించు హిందూ బంధువులందరికీ సెప్టెంబర్ నెల 7న శనివారం రోజు వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించుకొని గ్రామాలలో మూడు రోజుల పూజల అనంతరం సెప్టెంబర్ 9వ తేదీ సోమవారం రోజున గ్రామాల్లో అందుబాటులో ఉన్న చెరువులలో నిమజ్జనం చేయవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు. పట్టణంలో ఐదు రోజుల పూజల అనంతరం 11వ తేదీ అనగా బుధవారం రోజున కైప చెరువు నందు నిమజ్జనం చేయవలెనని కమిటీ వారు సూచించడం జరిగినది.

పీఎంజే జ్యువెల్లరీస్ స్టాల్‌ను ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ నందు పీఎంజే జ్యువెల్లరీస్ స్టాల్స్‌ను నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి, డాక్టర్ ఆరిఫా భానులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో పీఎంజే జువెలరీ స్టాల్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నంద్యాల ప్రజలు ఎక్కడెక్కడో తిరగాల్సిన అవసరం లేదని వారికి కావాల్సిన రీతిలో అనేక మోడల్స్ లో నగలు, గొలుసులు, ఉంగరాలు, కడియాలు, కమ్మలు ఇలాంటి అన్ని రకాల బంగారు వస్తువులు ఇక్కడ లభ్యమవుతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన బంగారు ఆభరణాలను తిలకించారు.

ఫ్రీ హోల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయకండి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఫ్రీ హోల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని ఫ్రీ హోల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించారు. నిషేధిత ఆస్తుల జాబితాకు సంబంధించి సెక్షన్ 22ఏ పరిధిలోకి వచ్చు అసైన్డ్ భూములు, గవర్నమెంట్ ల్యాండ్స్, దేవాలయ భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారసత్వం ప్రకారం సంక్రమించే ఇంటి స్థలాలు, ఇండ్లు తదితర వాటికి లింక్ దస్తావేజులు లేనప్పుడు మండల తహశీల్దార్ లేదా మండల డెవలప్మెంట్ అధికారి వారిచే ధ్రువీకరణ పత్రము జారీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. డీఆర్వో పద్మజ, జిల్లా రిజిస్టార్ చెన్నకేశవరెడ్డి, సబ్ రిజిస్టార్‌లు తదితరులు పాల్గొన్నారు.